విజయవాడ-గుంటూరు-తెనాలి పట్టణాభివృద్ధి సంస్థ, విజయవాడ, ఉపాధ్యక్షుల వారి ఉత్తరువులు.

హాజరు : ~~శ్రీ కె. చక్రధర రావు~~ శ్రీ రాజీవ్ శర్మ, ఐ.ఏ.ఎస్.

ఆర్.డిస్.నెం. 3/2257/87 తేది. 6-11-89.

విషయము : భవన నిర్మాణము - చల్లావారి పాలెం గ్రామపంచాయితీ గుంటూరు మండలము - డి/రు నెం. 913, 914 నందు ~~ఆ.నెం.~~ కేంద్రీయ విద్యాలయము ~~ఓ.నెం./టి.ఎస్.నెం.~~ వారిచే నేల, మొదటి మరియు రెండవ అంతస్థు భవన ~~ల~~ నిర్మాణమునకు మంజూరు ఉత్తరువులు జారీ చేయడమైనది.

సూచిక : 1. దే. 25-6-87 వ తేదిగల శ్రీ అసిస్టెంటు ఇంజనీరు, పి.డబ్ల్యు.డి. గారి యొక్క దరఖాస్తు.

2. విజిటి పట్టణాభివృద్ధి సంస్థ కా.క. గారి తీర్మానము సంఖ్య : 421 ' దే. 27-2-88.

ooo

ఉత్తరువు

1-11-89

ప్రిన్సిపాల్, కేంద్రీయ విద్యాలయము, చల్లావారి పాలెం ------------------------------ అనువారికి పైన వివరించిన నిర్మాణమునకు ఆంధ్రప్రదేశ్ పట్టణప్రాంతాల (అభివృద్ధి) చట్టము, 1975 సెక్షన్ 13 క్రింద ఈ దిగువ వివరించిన షరతులకు లోబడి ఈ సంస్థ యొక్క ఆమోదము తెలియ చేయడమైనది.

ఉపాధ్యక్షుల తరుపున,
~~విజిటి పట్టణాభివృద్ధి సంస్థ, విజయవాడ.~~

8/11/89

కు :
ప్రిన్సిపాల్
కేంద్రీయ విద్యాలయము,
జి.టి. రోడ్,
గుంటూరు - 522 003 ఆమోదించిన ప్లానులు.

నకలు :
~~గ్రామనిర్వహణాధికారి~~/సర్పంచ్,
చల్లావారిపాలెం గ్రామపంచాయితీ,
గుంటూరు మండలము.
ఆమోదించిన ప్లానులు జతపరచడమైనది.

<u>షరతులు :</u>

1. ఈ సంస్థ అనుమతి యిచ్చిన తేది నుండి 12 (పన్నెండు) మాసములు మాత్రమే చెల్లును. కట్టడము నిర్మాణము పూర్తి కాని యెడల గడువు తేదికి 30 దినములు ముందుగా అనుమతి పొడిగింపునకు ఫీజు చెల్లించి దరఖాస్తు చేయవలెను. అనుమతి గడువు పొడిగింపు కూడా ఈ సంస్థ నుండియే పొందవలెను.

2. తనిఖీ అధికారి కోరినపుడు ఋజువు చేసికొనుటకు గాను దరఖాస్తుదారుడు అనుమతి పొందిన ప్లానులను అనుమతి ఉత్తరువులను స్థలములో వుంచవలెను. అట్లు చేయనిచో ఆకట్టడము అనుమతి పొందని కట్టడముగా భావించి ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి) చట్టము, 1975

అనుమతి సంబంధించిన స్థలము మీద ఏమీ హక్కును ఋజువు చేయదు.

4) ఈ అనుమతికి ధరఖాస్తుదారుని పట్టా భూగరిష్ట పరిమితి చట్టము 1975 నుండి మినహాయింపునకు ఏవిధమైన సంబంధము లేదు.

5) ధరఖాస్తుదారుడు ఈ అనుమతికి లేక మరి ఏవిధమైన అనంతర షరతులకు భిన్నముగా ఏమీ నిర్మాణము చేయరాదు.

6) కాంపౌండు గోడ ఎత్తు రోడ్డు లెవెల్‌నకు 2-5 మీ. మించియుండరాదు. గేటు తలుపులు బయటకు అనగా రోడ్డు వైపుకు తెరువబడరాదు. గుమ్మం వద్ద గేటు వద్ద షె కప్పు పబ్లిక్ స్థలము లేక వీధిలోనికి చొచ్చుకొని రాకూడదు. మరియు సదరు రూఫ్ నుండి వర్షపు నీటిని స్థలములోనికి గాని, రోడ్డు మీదికి గాని, రోడ్డు మార్జిన్‌లోనికి గాని రానీయకూడదు. రోడ్డు జంక్షన్‌లవద్ద, మూలలందు సరిపడిన స్థలము వదలి, గోడ అవసరమైనంత వంపు చేసి కట్టుకొనవలెను.

7) రోడ్డు మార్జిన్‌లో గాని, పబ్లిక్ స్థలములో గాని, ఏ సందర్భములోను ఆక్రమణ చేయరాదు. బిల్డింగ్ లోనికి గాని స్థలము లోనికి గాని వెళ్ళుటకు కట్టుకొను మెట్లు ధరఖాస్తుదారుని స్వంత స్థలములో మాత్రమే కట్టుకొనవలెను.

8) పాయిఖానా దొడ్డి సెప్టిక్ ట్యాంకు పద్ధతిలో ఆమోదించబడిన ప్లాను ప్రకారము కట్టుకొనవలెను.

9) నాళికి 1 మీటరు ఎత్తున తక్కువకాకుండా, పేరాపెట్ గోడ మరియు చుట్టుప్లాట్‌ఫారము కట్టవలెను.

10) మురికి నీరు పోవుటకు కాంపౌండ్‌లో నీరు నిల్వలేకుండా చేయుటకు అవసరమగు డ్రైనులు, ఇంకుడు కుండీ మొదలగునవి ఏర్పాటు చేసుకొనవలెను.

11) పొగగొట్టము లేక గంధకము వంటి ఇంటి కప్పుపైకి ఏర్పాటు చేయవలెను.

12) ఏ.పి.హెచ్. ఆక్టునందలి సెక్షన్ 33, 39 ల ప్రకారము జిల్లా హెల్త్ ఆఫీసరు నుండి సెక్షన్ 26 ప్రకారము ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారి వద్ద నుండి, శానిటరీ సర్టిఫికేటు పొందనిదే బిల్డింగ్ వాడకమునకు ఉపయోగించరాదు.

13) బిల్డింగ్ పని పూర్తి అయినట్లు లేక బిల్డింగ్ ఉపయోగములోనికి తీసుకొన్నట్లు ఏది ముందు అయినప్పటికి వెంటనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి, వ్రాతపూర్వకముగా తెలియపర్చవలెను.

14) ఆమోదించబడిన ప్లానుకు ఏవిధమైన మార్పులు తలపెట్టినను, సదరు మార్పులు చేయక ముందు సవరించబడిన ప్లానులు ధరఖాస్తుతో దాఖలు చేసుకొనవలెను. అట్లు ఆమోదము పొందు వరకు ఏవిధమైన మార్పులు చేయరాదు.